తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
05 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# రైల్వే లైన్ నిర్వాసితులకు నాన్ ఏజన్సీ రేట్లు చెల్లించాలి

**○ఎకరాకు రూ.19లక్షలు, గజానికి రూ.6300 ఇస్తామన్న అధికారులు**

**○వైరా ఎమ్మెల్యే జోక్యంతో మరో సారి సమావేశంలో ఫైనల్ రేట్లు**

**○కలెక్టరేట్‌లో రైల్వే లైన్ నిర్వాసితులతో అధికారుల సమావేశం**



**కారేపల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :**
రైల్వే డబ్లింగ్ లైన్ కోసం సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధిలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నాన్ ఏజన్సీ రేట్లు చెల్లించాలని రైల్వే లైన్ నిర్వాసితులు అధికారులను కోరారు. డోర్నకల్ - భద్రాచలం రోడ్ రైల్వే డబ్లింగ్ లైన్ పనుల కోసం సేకరించిన భూములకు రేటు విషయమై చర్చించేందుకు ఖమ్మం జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ నిర్ణయించిన రేటును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నిర్వాసితుల ఎదుట ప్రకటించారు. వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.19 లక్షలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ. 6300 చెల్లిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. సింగరేణి రెవిన్యూ గ్రామంలో నాన్ ఏజన్సీ అని అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకొని మానవతా దఅక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. 10 శాతం అయినా పెంచాలని భూ నిర్వాసితులు ప్రాధేయపడ్డారు. నిర్వాసితులకు పరిహారం నిర్ణయించటానికి రెండోసారి ఏర్పాటు చేసిన సమావేశం లో కూడా పరిహారం పెంచడంలో అధికారులు నిర్ణయం తీసుకోలేదు. దీంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జోక్యం చేసుకోని అధికారులు, నిర్వాసితులతో మాట్లాడారు. ఎమ్మెల్యే సమక్షంలో మరోసారి సమావేశం ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించమని అధికారులను నిర్వాసితులు కోరారు. వారం రోజులలో ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని నిర్వాసితులను అధికారులు కోరారు.

**అధికారులతో ఫోన్లో మాట్లాడిన వైరా ఎమ్మెల్యే**

కలెక్టరేట్ లో శనివారం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిద్ధమయ్యారు. ఈ సమావేశానికి అత్యవసర పనుల వల్ల కలెక్టర్, జేసీ సమావేశానికి అందుబాటులో ఉండటం లేదని తెలియటంతో ఎమ్మెల్యే ఫోన్లో జేసీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి తో మాట్లాడారు. రైతులు, ఇళ్ళు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. మరో సమావేశానికి తాను తప్పనిసరిగా హాజరవుతానని అధికారులు, భూ నిర్వాసితులతో చర్చించి ఆ సమావేశంలో రేటు ఫైనల్ చేద్దామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు నిర్వాసితులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఎమ్మెల్యే బత్తుల, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**





**జనంసాక్షి మిర్యాలగూడ:**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు శనివారం నాడు మిర్యాలగూడ పట్టణ హౌసింగ్ బోర్డులో గల శ్రీ సాయి టెక్నో స్కూల్ లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కి ముఖ్య అతిథులు గా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కేతావత్ జవహర్ నాయక్, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనం సాక్షి కథనానికి కదిలిన యంత్రాంగం

**○పాములపాడులో డ్రైనేజీ కబ్జాలపై అధికారుల విచారణ**


పాములపాడులో డ్రైనేజీ కబ్జా అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి):**
మండలం లోని పాములపాడు గ్రామం లో డ్రైనేజీ కాలువల ఆక్రమణ పై ఫిబ్రవరి 23న జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది గ్రామంలో కాలువల కబ్జా వల్ల మురుగునీరు రోడ్లపైనే నిలిచి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, ఆక్రమణదారుల ఆగడాలతో గ్రామం మురుగుకూపంగా మారిందని పత్రికలో వచ్చిన వార్త జిల్లా అధికారుల్లో కదలిక తెచ్చింది ఈ నేపథ్యంలో శనివారం మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సంగీత, గ్రామంలో పర్యటించారు స్థానిక సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ తో కలిసి కబ్జాకు గురైన డ్రైనేజీ కాలువలను స్వయంగా పరిశీలించారు. కాలువలపై చేపట్టిన అక్రమ కట్టడాల వల్ల మురుగు నీరు నిలిచిపోయి రోడ్లపై ప్రవహిస్తున్న తీరును, ఇళ్లలోకి మురుగు నీరు చేరుతున్న దుస్థితిని అధికారులు స్వయంగా చూసి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంగీత మాట్లాడుతూ జనం సాక్షి లో వచ్చిన కథనం ఆధారంగా క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించామని, ప్రజా అవసరాల కోసం ఉన్న డ్రైనేజీ కాలువలను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఆక్రమణలను వెంటనే తొలగించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ స్తులు తమ గోడును పత్రిక ద్వారా వెలుగులోకి తెచ్చి, అధికారులను కదిలించినందుకు పాములపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విచారణతో సరిపెట్టకుండా, తక్షణమే ఆక్రమణలను కూల్చివేసి గ్రామానికి పారిశుధ్య సమస్య నుంచి విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, బాధితులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కలకలం

**భవనం పైనుంచి దూకిన విద్యార్థిని**

**ప్రాణాపాయ స్థితిలో విద్యార్థిని.. కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**

**కోదాడ, ఏప్రిల్ 04( జనంసాక్షి):**
కోదాడలోని ఓ మహిళా ఇంజనీరింగ్ కళాశాల భవనం పైనుంచి శుక్రవారం సుమారు సాయంత్రం 6 గంటల సమయంలో దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన బీటెక్ విద్యార్థిని. గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ యాజమాన్యానికి తెలపగా వారు హుటాహుటి న కోదాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. విద్యార్థిని పరిస్థితి విషమం గా ఉంది. ఈ ప్రమాదంలో ఆమె రెండు కాళ్లు విరిగాయని సమాచారం. మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాదు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. విద్యార్థినిధి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలుకి చెందిన ఈమె ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. ఆందోళనలో విద్యార్థిని తల్లిదండ్రులు.



# ప్రాథమిక పాఠశాల సందర్శన

**నూతనకల్ ఏప్రిల్ 4 (జనంసాక్షి)**
మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ సందర్శించి పరిశీలించారు శనివారం ఆయన పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూ సమాధానాలు రాబట్టారు విద్యార్థులు పాఠశాలకు క్రమశిక్షణతో టై బెల్టు యూనిఫామ్ తో పాఠశాలకు హాజరుకావాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పిన బోధనను అర్థం చేసుకొని మంచి విద్యను అందు కోవాలని విద్యార్థులను వారు కోరారు అనంతరం మధ్యాహ్నం భోజనం తయారీని తనిఖీ చేసి పరిశీలించారు విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని భోజన ఏజెన్సీ వారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య, ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ○సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల, ఏప్రిల్ 4(జనంసాక్షి):** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, బాలింతలు గర్భిణీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారం, పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడి సెంటర్లకు కావలసిన ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా గర్భిణీలకు బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని, అలాగే చిన్న పిల్లలకు గుడ్లు బాలామృతం తదితర ఆహారాన్ని అందిస్తూ పిల్లలకు చిన్నతనం నుంచే మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో ఉన్న ప్రైమరీ హైస్కూల్ ను బలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను, రెండు జతల బూట్లను ఉచితంగా అందించడంతో పాటు అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తుందని, కావున నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను ఇతర ప్రైవేటు పాఠశాలకు పంపి వేల రూపాయల ఫీజులను కట్టి ఆర్థికంగా నష్టపోకుండా ఇలా ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఉన్నతమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే గ్రామస్తులు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి ఉచిత వైద్యం మరియు అవసరమైన మందులను పొందాలని, నేడు ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్ కి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని, నాడు నేను రాను బిడ్డ సర్కారు దవాఖానకు అన్నారని, నేడు మేము పోము బిడ్డ ప్రైవేట్ దవాఖానకు అనే పరిస్థితి ఉందని, ప్రతి ఒక్కరు ప్రైవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే నాణ్యమైన విద్య, వైద్యమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అంగన్వాడి కార్యకర్త ఉమా, ఏఎన్ఎం రమణ, ఆశా కార్యకర్త, అంగన్వాడి ఆయా, గ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మేదరమెట్ల అనసూయ సంతాప సభ




**గరిడేపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి):** వెలిదండ గ్రామంలో సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు అనసూయమ్మ సంతాప సభ సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నాడు తెలంగాణలో నైజాం రజాకార్ల రాచరిక పాలన కొనసాగుతున్న రోజుల్లో అనసూయమ్మ ధనిక రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ తన భర్త చూపిన బాటలోనే అన్యాయాలు అక్రమాలను ఎదిరించి పోరాడిన వ్యక్తి సీతారామయ్య కు వెన్నంటి ఉండి ఎన్ని కష్టాలు వచ్చిన కన్నీళ్లు వచ్చిన సీతారామయ్య కి విప్లవ ప్రత్యక్ష ప్రభావం చూపి కామ్రేడ్ అనసూయమ్మ ఆ కాలంలో వచ్చిన నిర్బంధాలను తట్టుకొని ఇల్లు వదిలి ఊరు వదిలి పోలీస్ నిర్బంధాల్ని తప్పించుకొని ఇతర జిల్లాలు వలసపోయి పావలా రూపాయికి కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించిన అనసూయమ్మ నేటి తరానికి అవసరమని అన్నారు. ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన అనసూయమ్మ ధన్యజీవి అని రంగారెడ్డి అన్నారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ తీవ్ర నిర్బంధ సాగుతున్న రోజుల్లో అనేకసార్లు పోలీసులు మిలటరీ ఇంటిని దోచిన చేసినప్పటికీ మొక్కువని దీక్షతో ఉద్యమం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి అనసూయమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శేఖర్ రావు, ములకలపల్లి రాములు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పోటు లక్ష్మయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావుల రాములు, మాజీ సర్పంచ్ వెలిదండ మాజీ సర్పంచ్ మేకల నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు అరుణ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి , కొదమగుండ్ల నగేష్ , ఎస్ కే సైదా , ముత్యాలు, సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, చిలుకూరు మండల కార్యదర్శి రాములు, హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్ , సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, అంబటి బిక్షం, శాఖ కార్యదర్శి యానాల బిక్షమయ్య , మాజీ ఎంపీటీసీ సుశీల ,బి అర్జున్ , దోసపాటి బిక్షం, సుధాకర్, ఏనాల సోమయ్య , రాయిరాల శ్రీనివాస్, హేమ గాని వెంకటేశ్వర్లు, సారెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాడుగులపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 04 ( జనంసాక్షి):** రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించి లాభపడాలనే ఉద్దేశంతో నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు వేములపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సీఓ రవీంద్ర రావు పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ సరోజ పావని మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరూరి నరేష్, ఇన్చార్జి ఎంపీడీవో సంగీత, ఎస్సై కృష్ణయ్య, డిటి కత్తుల సైదులు, ఆర్ఐ సత్యనారాయణ, జీపిఓ పెదమం శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది సుదర్శన్,వేములపల్లి పిఏసిఎస్ సిబ్బంది శేఖర్, యాదగిరి, రాజు, ఇవాన్, సూరితో పాటు స్థానిక రైతులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు అందరూ కలిసి తూకం యంత్రాలను పరిశీలించి, రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

# సమిష్టిగా పనిచేస్తేనే నియోజకవర్గం సాధ్యం

**జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ముక్కామల దుర్గయ్య**



**రామన్నపేట ఏప్రిల్ 4 (జనంసాక్షి):** ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాలలోని నాయకులు, గ్రామాల ప్రజలు కలిసి సమిష్టితో కృషితోనే నియోజకవర్గం ఏర్పడుతుందని మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కామల దుర్గయ్య యాదవ్ ఒక ప్రకటనలో శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండల పరిసర ప్రాంత ప్రజలు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు , ప్రజా సంఘాల నాయకులు అందరూ ఏకమై రామన్నపేట నియోజకవర్గం సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని దానికోసం, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయి, అధికారులను కలవడంతో పాటు, అనేక హోదాలలో ఉన్న రాజకీయ నాయకులను, ప్రజాప్రతినిధులను, రాష్ట్ర కేంద్ర మంత్రులను కలిసి రామన్నపేటకున్న భౌగోళిక పరిస్థితులను గత చరిత్రను వివరిస్తూ రామన్నపేట నియోజకవర్గం సాధన తోపాటు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రాజకీయాలకతీతంగా కలిసి ముందుకు సాగాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆరోగ్యలక్ష్మి కమిటీ ఎన్నిక

## చైర్ పర్సన్ గా సర్పంచ్ దారావత్ కవిత



**పెన్ పహాడ్ ఏప్రిల్ 04 (జనం సాక్షి) :** మండల పరిధిలోనిన్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి) సమావేశంలో ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీని శనివారం అంగన్వాడీ కార్యకర్త సంఘ కన్వీనర్ వంకుడోత్ ఝాన్సీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ చైర్ పర్సన్ గా స్థానిక సర్పంచ్ ధారావత్ కవితా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఝాన్సీ తెలిపారు చైర్ పర్సన్ గా ఎన్నికైన కవిత మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ తన ప్రధాన లక్ష్యమని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే పోషకాహారం, సేవలు అర్హులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో కమిటీని సమర్థవంతంగా నడిపించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు కమిటీ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్త చైర్ పర్సన్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అమాలి, సైన్స్ ఉపాధ్యాయురాలు మాధవి, ఆశా కార్యకర్త ఇందిరా, కమిటీ సభ్యులు దివ్య, త్రిష, శ్రీదేవి, తన్ని, రవీందర్, జయమ్మ, బుజ్జి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు...



## 29వ వార్డులో సీసీ రోడ్ ప్రారంభం

**వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభం**

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 4 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని 29వ వార్డులో హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన సీసీ రోడ్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో భువనగిరిని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, గ్యాస్ చిన్న, దొంత సావిత్రి, నర్సింహా, శ్రీధర్, వెంకటేష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హాలియా మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**హాలియా ఏప్రిల్ 4 జనం సాక్షి**

హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు హాలియాలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య అనుముల మండల ఆర్య వైశ్య సంఘ నాయకులు వీ రుమళ్ళ కృష్ణయ్య సాయిబాబా గుడి చైర్మన్ తెలపోలు శేఖర్ కొండూరు వెంకటేశ్వర్లు మంచుకొండ ప్రభాకర్ హాలియా మంచుకొండ వెంకటేశ్వర్లు కిరాణం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య యాద ఈద య్య తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్‌కు ఘన సన్మానం

**జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ మర్యాదపూర్వక భేటీ**

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 4 (జనంసాక్షి)**

భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, జిల్లా కోర్టుకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. కోర్టు అభివృద్ధికి మున్సిపల్ సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్, జగన్, పిట్టల బాల్‌రాజు, డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ఆర్చి నిర్మాణమునకు స్థలం పరిశీలన



**మేళ్లచెరువు (జనంసాక్షి)**

శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం మేళచెరువునకు ఆర్చి నిర్మాణం చేయుటకు మన సమీపంలోని ఇండియన్ బంకు వద్ద దేవదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు దేవాలయ అర్చకులు స్థల పరిశీలన శనివారం పర్యవేక్షించారు రాష్ట్ర ప్రభుత్వం మహాశివరాత్రి సందర్భంగా దేవాలయానికి కోటి రూపాయల అభివృద్ధి నిధులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మంజూరు చేయించగా ఆ నిధుల నుండి 23 లక్షల రూపాయలను ఆర్చి నిర్మాణం చేసేందుకు కేటాయించారు. ఈ ఆర్చి నిర్మాణమునకు దేవాదాయ శాఖ డి శ్రీనివాస్ శర్మ ఏఈ కిరణ్ కుమార్ నిర్మాణ స్థలమును పరిశీలించి అనుకూల స్థలంలో ప్లాన్ ఇస్టమేషన్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మంత్రి గారి ఆదేశాల మేరకు తొందరగా ల్యాండ్ నిర్ణయించి ప్లాన్ ఎస్టిమేషన్ వేసి టెండర్ కు వెళ్లాలని అధికారులను వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్లిలచ్చయ్య ఈవో నాగేల్ల శం బిరెడ్డి అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ ధనుంజయ శర్మ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి చౌటపల్లి దేవాలయం సింగారం సైదులు హరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకై

## పోరాటం అభినందనీయం

- ఇళ్ల స్థలాల ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు
- ప్రముఖ యూట్యూబర్ రఘు వెల్లడి

**ఖమ్మం, ఏప్రిల్ 04, (జనంసాక్షి) :**

అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన హక్కు అయిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో సీనియర్ జర్నలిస్టు టీఎస్ చక్రవర్తి టిడబ్ల్యుజేఎఫ్ యూనియన్ లో జిల్లా అధ్యక్ష హోదాలో అనేక నిరసన, వినతుల కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని అదే ఉద్యమ స్ఫూర్తితో సంతోష్ చక్రవర్తి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం చేపడుతున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రముఖ యూట్యూబర్ రఘు అన్నారు.. సంతోష్ చక్రవర్తి గత డిసెంబర్ నెలలోనే ఆనాటి యూనియన్ ద్వారా ఈ అంశాన్ని లేవనెత్తి... ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్ర నలు దిశల వ్యాపించేలా ఉద్యమ కార్యచరణ మనందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్, మీడియా అకాడమీ చైర్మన్, పలు రాజకీయ పార్టీల జాతీయ స్థాయి నాయకులు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి, ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ కు వినతిపత్రాలు సమర్పించి, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సాక్షాత్తు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి, చక్రవర్తి పనిచేసిన యూనియన్ కు ఆనాడు అందించిన సలహాలు.. సూచనలు.. ప్రభుత్వంతో సంబంధిత మెజిస్ట్రేట్ స్థాయి అధికారులు సమాలోచనలు, సంప్రదింపులు అంశాన్ని ఆనాడే చక్రవర్తితో మమేకమైన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం వ్యక్తిగత సమస్య కాదని, ఇది మొత్తం జర్నలిస్టు సమాజ ఆత్మ గౌరవానికి సంబంధించిన అంశమని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టులకు కనీస గృహ భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మేధావులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజాసంఘాల సహకారంతో కొత్త ఉద్యమాన్ని నిర్మించేందుకు చక్రవర్తి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## పరమాశించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా ఏప్రిల్ 4 జనంసాక్షి**

హాలియా పట్టణం, సాయి బృందావనం కాలనీకి చెందిన పిల్లి గిరిబాబు గారి తండ్రి పిల్లి రాములు గారు ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యలను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, పగడోజు సైదా చారి,బర్పటి సైదులు తదితరులు పాల్గొన్నారు..

# కొండమల్లేపల్లిలో ఘనంగా రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

## మానవాళి రక్షణ కోసం యేసు జన్మించారు : దైవజనులు సునీల్ కుమార్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి):**

యేసు ప్రభువు పవిత్రమైన దీవెనలు ప్రజలందరిపై ఉండాలని యేసు ప్రభువు తన బోధనల ద్వారా ప్రపంచంలో శాంతిని నెలకొల్పాడని దైవజనులు సునీల్ కుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట వివిధ చర్చీల పాస్టర్స్ వందలాది మంది క్రైస్తవ సోదరులు యువత రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి దైవజనులు సునీల్ కుమార్ మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం యేసు ప్రభువు ఈ లోకంలో జన్మించారని అందరిని సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా జీవితం గడపాలని మోసం అబద్ధాలు అక్రమాలు అన్యాయాల నుండి దూరంగా ఉండాలని పరులకు సేవ చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని యేసు ప్రభువు సూచించిన పద్ధతులల్లో జీవనం గడపాలని అన్నారు. యేసు క్రీస్తు ప్రభువు ద్వారా శాంతి సమాధానం కలగాలని దేశ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని దేవుని ప్రార్థించామన్నారు. దేశ నాయకులకు అధికారులకు మంచి పరిపాలన అందించే విధంగా ప్రభువు వారికి మంచి జ్ఞానం ప్రసాదించాలని దేశంలో యువత పెడద్రోవ పడకుండా మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు. సకాలంలో వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యేసు ప్రభువును ప్రార్థించామన్నారు. క్రైస్తవ సోదరులందరూ సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా ఉండాలన్నారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగు వారిని కూడా ప్రేమించమని క్రీస్తు బోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. రన్‌ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవజనులు దేవకుమార్, షాలెంరాజు, జకారియా, ఎలీషా, ఇమ్మానుయేల్, సామెల్, షావుల్, అందుగుల ప్రవీణ్, సంఘ సభ్యులు, క్రైస్తవ సోదరులు, యువత తదితరులు పాల్గొన్నారు.









# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయం

## రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు



**దేవరకొండ, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా ఖండించారు. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆయన అన్నారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ఆయన అడిగారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని ఆయన అన్నారు.ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ? మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ? గూండా రాజ్యం అమలు చేస్తారా ఆయన అన్నారు.సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ? పాలనను గాలికి వదిలేసారా అని అన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే? ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు,ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు అని ఆయన అన్నారు.మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటం అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర తెలంగాణ డీజీపీ డిమాండ్ చచేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే? ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## కౌన్సిలర్ కృషితో లో- వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### 28వ వార్డు లో నూతన స్తంభం ఏర్పాటు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి):**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో ఎండాకాలంలో తరచూ ఎదురవుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు కృషితో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...వార్డులో విద్యుత్ సరఫరా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏర్పాటులో విద్యుత్ శాఖ చూపిన చొరవ, సిబ్బంది పనితీరు అభినందనీయమని కొనియాడారు. కాగా నూతన స్తంభం ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతర శ్రామికుడు పేరుకి మరింత వన్నె తెచ్చేలా ఎండలో సైతం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు రజబెల్లి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మాడుగులపల్లిలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్
- సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500/- బోనస్
- తేమ శాతం 17% మించకుండా జాగ్రత్త వహించాలి



**మాడుగులపల్లి, ఏప్రిల్ 04(జనంసాక్షి):**
జిల్లాలో వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్ కుమార్ కోరారు శనివారం ఆయన మాడుగులపల్లి మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన పంట పొలాలను సందర్శించారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను వరి ధాన్యానికి మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. ఏ-గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ. 2389/-, సాధారణ రకానికి రూ. 2369/- గా కనీస మద్దతు ధరను ఖరారు చేసినట్లు వెల్లడించారు. వీటితో పాటు తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాల్‌కు రూ. 500/- బోనస్ ప్రకటించిందని, ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే సమయంలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ధాన్యంలో తేమ శాతం 17% ఉండే విధంగా ఎండబోసుకోవాలని, వడ్లలో తాలు, మట్టి పెళ్లలు లేకుండా జాగ్రత్త వహించాలని కోరారు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం. శివరాం కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు శాంతి సహనానికి మారుపేరు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
ఏసుక్రీస్తు శాంతి సహనానికి మారుపేరు అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం, శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించినటువంటి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన ప్రేమ కరుణ త్యాగనిరతి అందరికీ ఆదర్శనీయమని ఆయన బోధనలు మానవజాతికి మార్గదర్శకాలను అని సమాజంలో శాంతి నెలకొల్పడం పేదలకు అనాధలకు సాయం చేయడం ఏసుక్రీస్తు చెప్పిన మార్గం అన్నారు. రన్ ఫర్ జీసస్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు శారీరక దృఢత్వం మెరుగుపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, మున్నగిరి కాంతయ్య,వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, కోడెరెక్క శౌరి,చిలక విద్యాసాగర్ లో పాల్గొన్నారు.

# తేజ విద్యాలయలో భారతీయం

**కోదాడ, ఏప్రిల్ 4 (జనంసాక్షి):**
వందే మాతరం 150 ఏళ్ల ఉత్సవాలను పురస్కరించుకుని కొమరబండ తేజ విద్యాలయ పాఠశాలలో రేపు ఆదివారం సాయంత్రం 5.00 గంటలకు భారతీయం పేరున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ ఛైర్మన్ యేర్నేని కుసుమ వెంకటరత్నం , రిటైర్డ్ ఐఏఎస్ లు డా. చక్రపాణి , వాద్రేవు చినవీరభద్రుడు , పాఠశాల విద్యా సంయుక్త సంచాలకులు మారసాని సోమిరెడ్డి గారు , ప్రముఖ గాయకులు చింతల యాదగిరి పాల్గొనడం జరుగుతుంది. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో జాతిని ఐక్యం చేసిన వందేమాతరం గేయం ప్రాధాన్యతను తెలియజేస్తూ వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు అన్ని రాష్ట్రాలలోని చరిత్ర, సంస్కృతి, వారసత్వ అంశాలను వివరిస్తూ నృత్య కళలను ప్రదర్శించడం జరుగుతుంది. అందరికీ ఆహ్వానం తెలియజేస్తున్నామని డైరెక్టర్ సోమిరెడ్డి తెలిపారు.

## ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక పథకాల నమోదుకు దరఖాస్తు గడువు పెంపు - ఎంపీడీవో

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ద్వారా అమలుచేస్తున్న ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక -2025-26 పథకాల నమోదుకు దరఖాస్తు గడువును 8వ తేదీ వరకు పొడగించినట్లు ఎంపీడీవో జమలారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అనుసంధానంతో రవాణా విభాగానాకి - సంబంధించి ఈవీ ద్విచక్రవాహనాలు, త్రిచక్ర గూడ్స్ పాసింజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగంలో పాడి పశు వులు, సోలార్ పంపెసెట్ వంటి పథకాలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు టీజీవోబీఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకుని దరఖాస్తు ఫారమ్ హార్డ్ కాపీ, అవరసమైన పత్రాలు జతచేసి గ్రామీణ ప్రాంత అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**
మండలానికి చెందిన దయ్యాల బాలరాజు అనారోగ్యంతో మరణించగా. ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి, బిసి సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనుములలో పేకాటపై పోలీసుల దాడి

## అదుపులో ఒకరు, ముగ్గురు పరారీ

**హాలియా, ఏప్రిల్ 4 జనం సాక్షి:**
అనుముల కె.వి కాలనీ సమీపంలోని వాగు వద్ద పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శనివారం సాయంత్రం దాడి నిర్వహించారు. సుమారు సాయంత్రం 5:30 గంటల సమయంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులను గమనించిన వెంటనే అక్కడ ఉన్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మిగిలిన ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తి వల్లెపు కోటి (లింగయ్య కుమారుడు), నివాసం అనుముల కె.వి కాలనీగా గుర్తించారు.పరారీలో ఉన్నవారిలో ఓర్సు నాగరాజు, సంపంగి తిరుపతి, సంపంగి కళ్యాణ్ ఉన్నారు. వీరంతా అనుముల కె.వి కాలనీకి చెందిన వారేనని పోలీసులు తెలిపారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి రూ.500 నగదు, 52 పేక ముక్కలు, ఒక దూరవాణి యంత్రం స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై తెలంగాణ జూద నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడటం చట్టవిరుద్ధమని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ సూచించారు.

# నేడు ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి):**
అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఎస్ కెఆర్ కన్ స్ట్రక్షన్స్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి హాస్పిటల్ హైదరాబాద్, జిల్లా అందత్వ నివారణ కమిటీ సంస్థ వారు సంయుక్తంగా నేడు జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి మెగా వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య, ఐ క్యాంప్ ఇంచార్జి బత్తుల దామోదర్ రెడ్డి తెలిపారు.ఈ కంటి వైద్య శిబిరంలో అన్ని కంటి సమస్యలు చూడబడునని తెలిపారు.ఉచిత ఆపరేషన్స్ తో బాటు ఉచిత భోజన వసతి, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి 15 రోజుల తర్వాత చెకప్ కూడ చేయబడునని చెప్పారు.ఆపరేషన్ అవసరం ఉన్నవారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు గడ్డం వీరబాబు సెల్ నెంబర్ 7036259911ను సంప్రదించవచ్చని తెలిపారు.సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు అండగా ఉంటాం

## పారిశుద్ధ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించి పరిష్కరించాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీ 4 వ వార్డు ఇల్లందులపాడు, చెరుకు మల్లి వారి వీధి స్థానిక నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించి ఆ ప్రాంత ప్రజలతో చైర్మన్ సుజాత ముఖాముఖి నిర్వహించారు. ఇల్లందుల పాడులో కొన్నిచోట్ల డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వరదల సమయంలో నీరు నిలిచి ఇళ్లల్లోకి చేరు తుంది స్థానికులు తెలపడంతో ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరి శీలించడంతో పాటు డ్రైవ్ పూడిక తీస్తున్న పారిశు ద్ధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షించారు. అక్కడ కార్మికులతో మాట్లాడిన చైర్మన్ సుజాత పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పట్టణ పరిశు భ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఐ శివకృష్ణ, మేస్త్రి నరేష్, వార్డు ప్రజలు సత్యనారాయణ, షేక్ మదర్ సాహెబ్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవపురంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

**మధిర, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** మహాదేవపురం గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్య శి బిరం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి రవిచంద్ర, మహాదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, పుతుంబాక సుభాష్, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. మహాదేవపురం గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర

## మద్దులపల్లి మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి)** రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ తమ్మినేని, నవీన్, కౌన్సిలర్లు కృష్ణ కుమారి, దండి శ్రీజ, దండి రంగారావు, మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు, ఎదులాపురం సొసైటీ సీఈవో మహమ్మద్ అలీ, ఆరెంపుల సర్పంచ్ బండి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రంజిత్ నాయక్, భూక్యా సురేష్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని మృతదేహానికి అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని మామిళ్లగూడెం ప్రాంతంలో నాలుగు రోజుల క్రితం రైలు ఢీకొని మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. సుమారు 50 సంవత్సరాల వయస్సు గల మతి స్థిమితం లేని ఈ వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. మృతదేహాన్ని గుర్తించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, దీనిని అనాధ మృత దేహంగా భావించిన పోలీసులు అంత్యక్రియల నిర్వహణ కోసం అన్నం ఫౌండేషన్‌కు లిఖితపూర్వక అనుమతి అందజేశారు. అన్నం ఫౌండేషన్ సభ్యులు మార్చురీ వద్దకు చేరుకొని, రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎం. మురళీకృష్ణ, వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించారు. అక్కడ సంప్రదాయబద్ధంగా దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డిని కలిసిన మండల నాయకులు

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. 2026 డిసెంబర్లో జరగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేవీ రమణ ముచ్చటించారు. ఆ ఎన్నికలకు సంబంధించి మండలంలో విస్తృతంగా పనిచేస్తామని, యువ గ్రాడ్యుయేట్లను ఓటరుగా నమోదు చేయించడంతో బీఆర్ఎస్ తరపున రాకేష్ రెడ్డి గెలుపుకై పనిచేస్తామని తెలిపారు. రాకేష్ రెడ్డిని కలిసిన వారిలో నాయకులు గాడిద దామోదర్, చీకటి ప్రసాద్, సిద్దిల రవికుమార్, కాకి ప్రసాద్ లు ఉన్నారు.



# కాన్వకేషన్‌లో ఫాలక్ నాజ్‌కు డాక్టరేట్

**ఖమ్మం, (జనంసాక్షి) :** చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో ఫార్మసీ విభాగానికి చెందిన పరిశోధకురాలు ఫాలక్ నాజ్‌కు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఫార్మకాలజీ అంశంపై ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను ఈ గౌరవం లభించింది. సీడీసీ కళాశాల ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ పర్యవేక్షణలో ఫాలక్ నాజ్ ఈ పరిశోధన పూర్తి చేశారు. యూనివర్సిటీ అధికారులు పరిశీలన అనంతరం డాక్టరేట్ ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎస్ఐఆర్ – ఐఎంఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ నారాయణ్, గౌరవ అతిథులుగా మాజీ మంత్రి ఎనుగుల పెద్దిరెడ్డి, యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి. శంకర్ లింగం హాజరయ్యారు. ప్రస్తుతం ఖమ్మంలోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఫాలక్ నాజ్‌కు భర్త అస్లాం ఖాన్, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకుల అర్థం లేని విమర్శలు



**తుర్కపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురించి మాట్లాడే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత లేని బీఆర్ఎస్ నాయకు లు నిన్న నిర్వహించిన మీడియా సమావేశం లో బీర్ల ఐలయ్య పై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయని పార్లమెంటు సమావేశాల్లో కూడా ఆ ప్రాజెక్టుకు అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. బీర్ల అయిలయ్య స్వంత ఖర్చులతో సుమారు 100 చెరువులను నింపుతూ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటు న్నారని అన్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి 3700 ఇంది రమ్మ ఇండ్లు మంజూరై పేద౯ల సొంతింటి కల నెరవేరింది అన్నారు. వాసాలమర్రి గ్రామంలో సుమారు 200 ఇండ్లు నిర్మాణం జరుగుతోందని నియోజక వర్గంలో రోడ్డు నిర్మాణం విద్యాభివృద్ధి కోసం ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శి భూక్య రాజారాం నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, డిసిసి అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ ,అయినాల మహేందర్ రెడ్డి, మోహన్ బాబు, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, విజయ్ నాయక్ పాల్గొన్నారు.